Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 10 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 07 జనవరి 2026

## ఎసిబికి చిక్కిన మరో లంచావతారం




## హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు






# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

### శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య మిగతా2లో...

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

### - తెలంగాణ ప్రభుత్వం ప్రకటన




**హైదరాబాద్,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం మిగతా2లో...

# ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

### ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు

### అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో మిగతా2లో...

# కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగని రేవంత్

- తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్
- రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
- సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



**జనగామ,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. మిగతా2లో...



# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

### - అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి

**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీ లో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు మిగతా2లో...

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

- అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం
- మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో మిగతా2లో...



# సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్: భట్టి

**హైదరాబాద్,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 32మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, మిగతా2లో...

## బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

### 95శాతం అదుపులో ఉన్నట్లు వెల్లడి

### నిరంతరం నీటిని చిమ్మే ప్రయత్నం

### అదుపులోకి రావడానికి మరో ఐదురోజులు

### ఓఎన్‌జిసి అధికారుల వెల్లడి



**అంబేద్కర్ కోనసీమ,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరుసు మండ బ్లోఔట్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు ఓఎన్‌జీసీ సిబ్బంది శాయశక్తుల కృషి చేస్తున్నారు. దీనిపై డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మోరి - 5 వెల్ ఫీల్డ్‌పై ఓఎన్‌జీసీ తాజాగా ప్రకటన విడుదల మిగతా2లో...



## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

### - భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి

**నిర్మల్, 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం మిగతా2లో...

## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

### కోట తెలంగాణ వారసత్వ సంపద

### సిఎం రేవంత్‌రెడ్డికు కిషన్ రెడ్డి లేఖ



**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు. దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు మిగతా2లో...

# బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. న్యూఢిల్లీకి చెందిన డైరెక్టర్ విక్రమ్ సక్సెనాతో సహా ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజ్‌మెంట్, క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ నిపుణులతో కలిసి ఈ మంటలను నియంత్రించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు వివరించింది. అధిక సామర్థ్యం ఉన్న వాటర్ పంపులను వినియోగించి.. సమీపంలోని నీటిపారుదల వనరుల నుండి తాత్కాలిక కాలువను రూపొందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపింది. అందుకోసం సమగ్ర బ్లో అవుట్ నియంత్రణ ప్రణాళికను ఖరారు చేసినట్లు పేర్కొంది. అగ్నికీలల తీవ్రతను తగ్గించేందుకు నిపుణుల బృందం పని చేస్తోందని తెలిపింది. 600 మీటర్ల వ్యాసార్థంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి గాలి నాణ్యత, శబ్ద స్థాయిలను బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని ఓఎన్‌జీసీ వెల్లడించింది. ఇంకోవైపు ఈ మంటలను గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమండ్రి, నర్సాపురంలోని ఓఎన్‌జీసీ బృందాలు రంగంలోకి దిగాయి. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు తమ వంతు ప్రయత్నాలను ఓఎన్‌జీసీ బృందం ముమ్మరం చేసింది. ఎగసిపడుతున్న అగ్నికీలలు కొంత మేర తగ్గాయని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లోఔట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాతే.. ఈ ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులనే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. బ్లోఅవుట్ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఓఎన్జీసీ టెక్నికల్ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బ్లోఅవుట్ కట్టడి చర్యలు, భద్రతా పరిస్థితులపై స్పష్టత ఇచ్చారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కోనసీమలోని గ్యాస్ బ్లోఅవుట్ మరో ఐదు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందన్నారు. అయితే ఇప్పటికే 95 శాతం బ్లోఅవుట్‌ను విజయవంతంగా కట్టడి చేశామని, మిగిలిన గ్యాస్‌ను క్యాపింగ్ చేసేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు..అయితే, బ్లోఅవుట్ కొనసాగినా ఎలాంటి ప్రాణహాని, ప్రమాదం ఉండదని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని విక్రమ్ సక్సేనా తెలిపారు. గ్యాస్ లీక్ ప్రాంతంలో ప్రస్తుతం వాటర్ అంబ్రెల్లా భద్రతా విధానం అమలు చేస్తున్నామని, ఐదు వైపులా నిరంతరం నీరు చిమ్ముతూ మంటలు చెలరేగకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భూభాగంలో మిగిలిన గ్యాస్‌ను పూర్తిగా నియంత్రించేందుకు రోజుకు అనేక టెక్నికల్ పరిశీలనలు, నిపుణుల సూచనలతో క్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇక, ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఒక్క ప్రాణి కూడా ప్రమాదానికి గురికాలేదని అధికారులు ధృవీకరించారు. బ్లోఅవుట్ కారణంగా కాలిపోయిన కొబ్బరి చెట్లు, దెబ్బతిన్న పంట భూములకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మరో ఏడు రోజులు పాటు ఐదు వైపులా నీటిని చిమ్మే రక్షణ చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బ్లోఅవుట్ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం, ఓఎన్జీసీ నిపుణులు, కేంద్ర,రాష్ట్ర విభాగాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం 95శాతం కట్టడి కావడంతో ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గిందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు అధికారులు.

# ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు.హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగని రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్ధాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అవసరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

## 50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్



**కామారెడ్డి,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మధ్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంపై మాటు వేసి తహసీల్దార్ లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు

**హైదరాబాద్,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించాడు. మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ వేశాడు. డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల విక్రేతల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి అమన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.



# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్రం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# బాధ్యతాయుత డ్రైవింగ్ సమాజానికి భద్రత







**టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్, ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు**

**డ్రైవర్లందరూ రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలి**

**వేగ నియంత్రణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట**

**ఖమ్మం ఆర్టీసీ డిపోలో 2026 - జాతీయ భద్రతా మాసోత్సవాలు**

**డిపోలో డ్రైవర్లకు అవగాహన సదస్సు**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాధ్యతాయుత డ్రైవింగ్ సమాజానికి భద్రతను కల్పిస్తుందని టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు అన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవాలు సందర్భంగా గురువారం ఖమ్మం ఆర్టీసీ డిపో నందు డ్రైవర్లకు అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగింది. వేగ నియంత్రణతోనే ప్రమాదాలకు అడ్డుకట్టని, రవాణా భద్రతపై డ్రైవర్లలో మరింత అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైవర్లందరూ రహదారి నియమాలను కచ్చితంగా పాటిస్తూ, బాధ్యతాయుతంగా వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ముఖ్యంగా వేగ నియంత్రణ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా ఉండడం, సీట్‌బెల్ట్ వినియోగం, వాహన నిర్వహణపై నిరంతర శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు డ్రైవింగ్ నైపుణ్యాలు, రహదారి భద్రతా సూచనలు, ప్రమాదాల నివారణ చర్యలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులను ఆర్టీసీ ఆర్‌ఎం సరిరామ్ శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఎంవీఐ దినేష్, ట్రాఫిక్ ఎస్ఐ సాగర్ తదితర అధికారులు పాల్గొని తమ సూచనలు అందించారు. జాతీయ భద్రతా మాసోత్సవాలను ఖమ్మం డిపో నందు ఎంతో ఉత్సాహంగా, విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# తెలంగాణలో జర్నలిస్టుల జోలికి వస్తే ఊరుకోం: సుందర్ కల్లూరి

- సంఘాలు కాదు జర్నలిస్టుల సంక్షమమే మాకు ముఖ్యం.
- జర్నలిస్టులను వేరు చేసి చూడడం తగదు.
- చిన్న పత్రికలకు, డిజిటల్ మీడియాకు అక్రిడేషన్ ఇవ్వాలి.
- జీవో 252 ని పునఃసమీక్షంచాలి.



**హైదరాబాద్ జనవరి 6( పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని ప్రతీ జర్నలిస్ట్ కి న్యాయం జరగాలని రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా అంటూ వేరు చేయడం తగదని, జీవో 252 ని పునఃసమీక్షంచాలని, అర్హులైన ప్రతీ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షమ పథకాలన్నీ జర్నలిస్టులకు అందాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేసారు. తెలంగాణ వ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్నటువంటి జర్నలిస్ట్ ల జోలికి వస్తే మాత్రం ఎంతటి వారైనా సరే ఉపేక్షంచే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు.మీకు జరిగిన ఇబ్బంది మా దృష్టికి తీసుకొస్తే, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం మీ దగ్గరికి వచ్చి మీకు కొండంత అండగా ఉంటుందని జర్నలిస్టులందరికీ భరోసా ఇచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు అనం చిన్ని వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ హనుమకొండ లో ఫైనల్ ఇయర్ చదువుతున్న NCC విద్యార్థి మేకల మంజునాథ్ 10 వ బెటాలియాన్ తరపున ఇండియన్ మిలిటరీ అకాడమీ ( IMA ) డెహ్రాడూన్ ఎంపికై 10 రోజుల శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ G. శ్రీనివాస్ మరియు చీజజ, జూ వడ్డె రాజేందర్,ర్ఘుటట సెక్రటరీ రవి కుమార్ అధ్యాపకులు చిన్న, వెంకన్న విద్యార్థులు అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ G. శ్రీనివాస్ మాట్లాడుతు చీజజ ద్వారా విద్యార్థులు దేశ సేవ లో పాల్గొనడానికి చక్కని అవకాశం కలుగుతుంది అని NCC ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ ఏర్పడుతుంది అని పేర్కొన్నారు

– హనుమకొండ: జనవరి 6( పిసిడబ్ల్యూ న్యూస్):

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మహిళల కోసం మహిళలతో ఏర్పడినది పరకాల ఇందిరా మహిళా డైరీ**



**హనుమకొండ, జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల సమావేశాన్ని నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు డిఆర్ డి ఏ అధికారులు మరియు పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తి తరల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల తో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు అంటే ఆత్మవిశ్వాసానికి,నమ్మకానికి ప్రతిరూపమని అన్నారు. మనందరికీ భయం బాధ్యత ఉంటేనే ముందుకు వెళ్తామన్నారు.పరకాల ఇందిరా మహిళా డైరీకి ప్రస్తుతం10వేల మందికి పైన సభ్యత్వం, వాటదనం కట్టి ఉన్నారని అన్నారు.గేదలు లేని వారికి సబ్సిడీతో లోన్లు, గడ్డి విత్తనాలు ఇప్పిస్తామని, మందులు, తక్కువ ధరలో దాన, గేదెల పెంపకం, డైరీ నిర్వహణ తదితర సౌకర్యాలను ఇప్పిస్తామన్నారు. వెటర్నరీ వైద్యుల సేవలు ప్రతి గ్రామంలో ఉండేలా చర్యలు చేపడతామన్నారు.ముల్కనూరు డైరీ కి సంబంధించిన వారితో శిక్షణ ఇప్పిస్తామని, పశువులకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు.



70 సంవత్సరాల లోపు మహిళలు సభ్యత్వం తీసుకోవడానికి అర్హులని తెలిపారు. చిన్న రైతులు, చిన్న కుటుంబాలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పరకాల ఇందిరా మహిళా డైరీ కృషి చేస్తుందని అన్నా రు. మొత్తం డైరీ పరిధిలో 58 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉన్నాయని అన్నాడు. డైరీ కి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోకి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# మహిళలకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పాటు చేయడమే స్వయం సహాయక సంఘాల లక్ష్యం

- మహిళా సంఘాలకి నూనె టీనులు పంపిణీ



**బెల్లంపల్లి జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని లంబడి తండా గ్రామ పంచాయతీలోని సరస్వతి గ్రామ సంఘంలో ఆహార భద్రత కింద గ్రామ సంఘ సభ్యులకు నూనె టీనులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సాగర్ల లక్ష్మణ్ సర్పంచ్, ఉప సర్పంచ్ జిళ్ళ రజిత రంగ ప్రశాంత్, ఏపిఎం విజయలక్ష్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడి, కుటుంబ స్థాయిలో ఆర్థిక భద్రత పెరుగుటాని, మహిళలను ఆర్థికంగా చేయూతనిచ్చుటకొరకై స్వయం సహాయక మహిళ సంఘాలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు తీస్తుళ్తోంది. గ్రామీణ పేద మహిళలను సంఘాలుగా ఏర్పరచి, వారిని ఆదాయోపాధి, స్వయం ఉపాధి వైపు దారి చూపడం మా ధేయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు నెంబర్స్ కందుల వసుంధర, రంగ శ్రీలత, బెల్లంపల్లి మండల సమాఖ్య అధ్యక్షరాలు లావణ్య, గ్రామ పెద్దలు కనవేని రాజేశం, కందుల రాజమౌళి, సిసి రామకృష్ణ, వివో ఏ మంజుల, జాగర వెంకటేష్, సాగర్ల్ రవి, గ్రామ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగింది

# స్కానింగ్ సెంటర్‌లపై నిఘా ఉంచాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ, జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండ ఉండేందుకు స్కానింగ్ సెంటర్ లపై పటిష్ట నిఘా ఉంచటంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పి సి పి ఎన్ డి టి (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం) జిల్లా మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో ఈ సంవత్సరం జరిగిన జననాలలో లింగ నిష్పత్తి ఎలా ఉంది అమ్మాయిల సంఖ్య ఏ మండలాల్లో తక్కువగా ఉందనే అంశాలపై సమీక్షించడం జరిగింది. వెయ్యి మంది బాలురులకు 925 మంది బాలికలు ఉన్నారని తెలుపగా అందుకు కారణాలను విశ్లేషించాలని, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, పోలీస్ శాఖలు దానికి అనుగుణంగా కార్యక్రమాల ను నిర్వహించాలని అన్నారు. అలాగే అనుమానిత స్కానింగ్ సెంటర్ లపై పటిష్టమైన నిఘా ఉంచడమే కాకుండా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎంటీపీ కిట్ ల అమ్మకానికి సంబంధించిన రికార్డులను, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లను పరిశీలించాలన్నారు. ముఖ్యంగా ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు అప్పటికే ఆడపిల్లను కలిగి ఉన్న గర్భిణీ స్త్రీలను, అలాగే మొదటి త్రైమాసికంలో నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. రేడియాలజిస్టులకు, గైనకాలజిస్ట్ లకు వర్క్ షాప్ నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన మాట్లాడుతూ సురక్షితం కాని పద్ధతిలో గర్భస్రావాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించాలని, అలాగే పోక్సో కేసులలో బాధిత అమ్మాయిలను వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఫాలో అప్ చేయాలన్నారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన లేదా చట్ట వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించినా 6300-030940 నెంబర్ కు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్, డెమో వి. అశోక్ రెడ్డి, ఎస్ వో ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మండల దీక్ష పూర్తి

- ఇరుముడితో అనిల్ స్వామిలి గురుస్వాములకు ఘనంగా సన్మానం



**వరంగల్, జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్)** :41 రోజులు అయ్యప్ప స్వామి మండల దీక్ష పూర్తి చేసి బండారి అనిల్ స్వామి మరియు కుటీరం స్వాములు చీర అశోక్, పోతరాజు రాజ్ కుమార్, ఆవుల శ్రీకాంత్, ఆవుల రాజు, కనుకుంట్ల హరిప్రసాద్ , గోల్కొండ ప్రసాద్ స్వాములు గురు స్వాములు చీర భరత్ కుమార్, గజ్జెల చంద్ర మోహన్ లను పూల మాలలు, శాలువాలతో ఘనంగా దక్షిణ తాంబూలాలు ఇచ్చి సన్మానం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బండారి అనిల్ స్వామి ఇరుముడి కట్టుకుని స్థానిక భద్రకాళి దేవాలయం లో అమ్మవారిని కుటుంబ సభ్యుల తో దర్శించుకొని అయ్యప్ప స్వామి 18 మెట్లు ఎక్కి,ఇరుముడి అప్పజెప్పి, అభిషేకం చేసి దేవాలయం లో మాల విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి సంకీర్తన అనిల్ దంపతులు, వర్షామహిత, మణి, చీర ప్రియాంక వినయ్ దంపతులు, లక్కీ , లియా,బండారి సునీత రాజ్ కుమార్, అప్పు, దంపతులు,చీర కవిత, బుర్రి భాగ్యలక్ష్మి, చైతన్య, జయలక్ష్మి, కాట్ల దివ్య, పేర్న రేణుకా శ్రీకాంత్ దంపతులు హన్సిని, మజ్జిగ సంతోష్ కుమార్, చీర స్రవంతి పవన్ దంపతులు పాల్గొన్నారు.

# ఏపీపీగా డివిఎస్ మూర్తి నియామకం



**పెద్దపల్లి,జనవరి 06:(పిసిడబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది దూడం వెంకట సాంబ మూర్తిని పెద్దపల్లి సీనియర్ సివిల్ మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.నియామక ప్రక్రియ పూర్తయిన అనంతరం,మంగళవారం ఆయన తన నూతన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.ఇకపై ఆయన కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదిస్తూ,ముఖ్యంగా పోలీసులకు సంబంధించిన క్రిమినల్ కేసులను పర్యవేక్షించి, వాదించనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావులకు డి.వి.ఎస్. మూర్తి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్,నూగిళ్ల మల్లయ్యలకు,పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్ మరియు ఇతర బార్ సభ్యులకు,తోటి న్యాయవాదులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.సుదీర్ఘ అనుభవం కలిగిన డి.వి.ఎస్.మూర్తి నియామకంపై న్యాయవాద వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు...





**కరీంనగర్ రూరల్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలోనీ బస్టాండ్ కమాన్ యాదవ వాడ లో మంచినీటి కి ఇబ్బంది పడుతున్న సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి తెలుపగానే వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయడం జరిగింది. బోర్ కి మంగళ వారం మోటార్ బిగించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, ఎలగందుల మాజీ ఉపసర్పంచ్ బోనాల నరేష్, బోనాల అంజయ్య, జంగిలి రాజు, గడ్డి శేఖర్, జంగిలి రవి, గుండా సిద్దు, మిట్ట వంశి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషితో పనులు ప్రారంభం: మాజీ ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్ ..



**చిట్యాల జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోచిట్యాల (చలివాగు) వెళ్లే R,B రోడ్డు నుండి శ్మశానవాటిక కు వెళ్ళే రహదారి సీసీ రోడ్డు అంచనా విలువ 70. లక్షల తో నిర్మాణ పనులకు గత కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. గారు శంకుస్థాపన చేసిన సందర్భంగా. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషితో మాజీ ఎంపిటిసి కట్కూరి పద్మా నరేందర్. ఆధ్వర్యంలో సోమవారం రోజున పనులు ప్రారంభించారు కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీందర్. యూత్ ప్రెసిడెంట్ అల్లం రాజు. బుర్ర రాజ్ కుమార్. బుర్ర మొగిలి గోల్కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య.. ఆరవ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలి

**● హరిద్వార్ గురుకులలో చదువు ● గురుకులంలో వసతులన్నీ ఉచితమే ● మార్చి 15 నుండి జూలై 15 వరకు హరిద్వార్లో ఇంటర్వ్యూ నిర్వహించబడతాయి ● హిందువులకు మాత్రమే**



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 6(పిసీడబ్ల్యూ న్యూస్):** హరిద్వార్ గురుకుల లో చదువు నేర్చు కోవాలనుకునే హిందువులకు మంచి శుభ పరిణామం. లిఎవరైనా హిందూ సోదరుడు తన కొడుకును హరిద్వార్ గురుకుల్‌లో చదువు కోసం చేర్చాలనుకుంటే, మార్చి 15, నుండి జూలై 15, వరకు హరిద్వార్‌లోని ఆచార్య పాణిగ్రహి చతుర్వేద సంస్కృత వేదపాఠశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి.తమ పిల్లవాడు 6వ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలి.గురుకులంలో వసతి, ఆహారం మరియు అన్ని ఇతర సౌకర్యాలు పూర్తిగా ఉచితం. అదనంగా, నెలకు 8,000 స్కాలర్‌షిప్ అందించబడుతుంది. పిల్లవాడు నాలుగు వేదాలు, వ్యాకరణం, సాహిత్యం, ఇంగ్లీష్ మరియు ఇతర ఆధునిక విషయాలలో విద్యను పొందుతాడు. గురుకుల్ వేదాలలో నిపుణుడిగా మారడానికి మరియు ఎం ఏ వరకు ఉన్నత చదువులకు మార్గదర్శకత్వం అందించడానికి కూడా సహాయపడుతుంది.ఈ సందేశాన్ని మీ అన్ని హిందూ సమూహాలలో పోస్ట్ చేయండి. మీ మతం యొక్క గొప్ప విద్యా సంప్రదాయానికి మద్దతు ఇవ్వడానికి వీలైనంత ఎక్కువ మంది హిందువులకు ఈ సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించండి.పూర్తి వివరాలు కోసంసంప్రదించండి!హీరాలాల్ జీ 9654009263ఈ సందేశం హిందువుల కోసం మాత్రమే ఉద్దేశించబడింది మరియు అందరు హిందువులకు చేరాలి.

# న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనది: రాష్ట్ర ఆవోప అడ్వైజర్ స్వరాజ్ బాబు...






**కరీంనగర్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనది, సమాజం లో మంచి గుర్తింపు కలిగినది వృత్తి అని తెలంగాణ రాష్ట్ర ఆవోప అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు అన్నారు. స్థానిక కృష్ణ నగర్ ఆవోప భవనం లో కరీంనగర్ టౌన్ ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవొపా) అద్యక్షులు నలుమచు సుదర్శనం ఆధ్వర్యంలో సోమవారం సాయంకాలం న్యాయ వాదులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గంజి స్వరాజ్ బాబు హాజరైనారు. ఈ సంద ర్భంగా అద్యక్షులు నలుమచు సుదర్శనం మాట్లాడుతూ విశిష్ట సేవలు అందిస్తున్న న్యాయవాదులను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు గంజి స్వరాజ్ బాబు,మాడురీ శ్రీనివాస్ ,కొత్త ప్రకాష్, కొండూరి అజయ్ చక్రవర్తి, కాచం రమేశ్, కట్కం శ్రవణ్, జూలూరి శ్రీరాములు, నీరుమల్ల శంకర్,బండ శివ కుమార్, సిఎచ్ సమత, జి మమత, యన్ సంధ్య లను శాలువా, మేమంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవొపా రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత ఈశ్వర్ ప్రసాద్, టౌన్ కార్యదర్శి వి సత్యనారాయణ, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**● గత ప్రభుత్వంలో అంతర్గత రోడ్లను పట్టించుకోలేదు.**

**● మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**





**కరీంనగర్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోగాని గ్రామాలలోగాని అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు మరియు స్థానిక నాయకుల కోరిక మేరకు వాటన్నిటిని గుర్తించి డ్రైనేజీలతో పాటు సిసి రోడ్ల నిర్మాణానికి సుడా నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులను మంజూరు చేసి పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆరేపల్లిలోని సరస్వతినగర్ డివిజన్ నెంబర్ వన్ లో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మరియు అదే డివిజన్ లో మరో 11 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.అదేవిధంగా కోతిరాంపూర్ డివిజన్ నెంబర్ 40లో గణేష్ నగర్ లింకు రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు చెర్ల పద్మ,ఎట్టెపు వేణు,బత్తిని చంద్రయ్య,బేతి సుధాకర్ రెడ్డి,గౌరయ్యగౌడ్,సత్తినేని శ్రీకాంత్, బత్తిని శ్రీకాంత్,హనుమండ్ల వెంకట్ రెడ్డి,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన గంగాధర విద్యార్థులు





**గంగాధర జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలకేంద్రంలోని వివేకానంద విద్యాలయం లో గత సెప్టెంబర్ లో ఆర్ట్ టీచర్ రామానుజా చారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి రంగోత్సవ్ డ్రాయింగ్, కలరింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో మొదటి బహుమతిగా సైకిల్ మరియు నాలుగవ బహుమతిగా కలర్స్ కిట్ తో పాటు ట్రోఫీ లు అందజేయడం జరిగింది. మొత్తం 611 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 136 మందికి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, ట్రోఫీలు మరియు ప్రత్యేక బహుమతులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్రవంతి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరిత పాల్గొని బహుమతులను అందజేసి, పిల్లలకు మరియు వారి తల్లితండ్రులకు రోడ్డు భద్రత అవగాహన గూర్చి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కళా వైభవాన్ని చాటేందుకు పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్ట్ టీచర్ రామానూజాచారి ఎంతో కృషి చేసి విద్యార్థులను ప్రోత్సహించారని అభినందించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే రంగోత్సవ్ పోటీలలో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి-రాజన్న, ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు నగేష్, పాఠశాల డైరెక్టర్ ఆనంత రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సింగా రావు, ఉషా రాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన తిమ్మాపూర్ మండలం బీజేపీ శ్రేణులు...



**తిమ్మాపూర్,జనవరి06(పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండల శ్రేణులు మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బీజేపీ నాయకులు పిస్క క్రిష్ణకిషోర్ లు కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు తో కలిసి మంత్రి కి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. . అలాగే ఈ సందర్భంగా తమ ఆశ్రమం లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శ్రీరామచంద్ర ఆశ్రమం కాలనీ, అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి అశోక్, సభ్యులు శ్రీరాములు,ఆశ్రమం మేనేజర్ మాచర్ల అంజయ్య లు మంత్రి ని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, తదితరులు కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీగా కరీంనగర్ జిల్లా వాసి అలివేలి రాజు నియామకం...



**కరీంనగర్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44 వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల నివాసి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అలివేలి రాజుని స్టేట్ జాయింట్ సెక్రటరీ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై,విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు.తనకు స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు రాజు ధన్యవాదాలు తెలిపారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు: చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిట్యాల మండల పరిధిలో నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి, పక్షులకు మరియు మానవ ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజా వినియోగంపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం విధించిందని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా చైనా మాంజాను నిల్వ ఉంచినా లేదా విక్రయించినా వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలకు పర్యావరణహితమైన పత్తి దారాలను మాత్రమే కొనివ్వాలని, ప్రమాదకరమైన చైనా మాంజా పట్ల అవగాహన కల్పించాలని కోరారు.

# వందేళ్లుగా సమాజ,మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్...







**- ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి...**

**- విద్యావేత్తల సమావేశం లో తెలంగాణ ప్రాంత కార్యవాహ శ్రీ కాచం రమేష్ జి**

**కరీంనగర్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** వందేళ్లుగా సమాజ, మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి అన్నారు. రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని కరీంనగర్లో విద్యావేత్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి, ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారు. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చిందని, స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం, పౌరవిదుల పట్ల ఆలోచించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి, నిస్వార్థం, తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం, ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. హిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో, రాజకీయ కోణంలో ఆలోచించినంతవరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి కరీంనగర్ జిల్లా సంఘచాలకులు సిపి. నిరంజనాచారి,కరీంనగర్ జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ తో పాటు విద్యావేత్తలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నేడే కేటీఆర్ పర్యటన

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి: మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, జనవరి 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం రానున్న నేపధ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఈ నెల 7న బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం తెలంగాణ భవన్‌లో నిర్వహించబడనుందని తెలిపారు.ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.

# బ్యాంక్ కార్యకలాపాలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ● హనుమకొండ డిసిసిబి లో డిసిఓ లతో బ్యాంక్ నిర్వహణ తీరుపై సమీక్షా సమావేశం**



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) కార్యకలాపాలను సమర్ధవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ లోని డిసిసిబి బ్యాంక్ ను డిసిసిబి చైర్ పర్సన్ హోదాలో కలెక్టర్ సందర్శించారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ పరిధిలోని జిల్లా సహకార శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంక్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకుంటూ బ్యాంక్ సాధించిన రికవరీ లు, సొంత డిపాజిట్లు, బ్యాంకు ప్రాపర్టీలు, లోనింగ్ పాలసీ, ఉద్యోగుల పని తీరు తదితర విషయాలపై సమీక్షించి సమర్థవంతంగా చేపట్టుటకు దిశా నిర్దేశం చేశారు. బ్యాంక్ నిర్వహణ తీరు సమర్ధవంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం నిర్వహించాలని, బ్యాంక్ పెర్ఫార్మెన్స్ ను పెంచుతూ పోవాలని, అదేవిధంగా బ్యాంక్ సిబ్బంది నిబద్ధత తో విధులు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం నూతన సం.2026 సందర్భంగా బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్య క్రమం లో హనుమకొండ డి సి ఓ సంజీవ రెడ్డి, జనగామ డి సి ఓ కోదండరాం, డి సి ఓ జయశంకర్ భూపాలపల్లి వాలు నాయక్, వరంగల్ డి సి ఓ నీరజ , బ్యాంక్ సి ఈ ఓ వజీర్ సుల్తాన్ డి పి ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 8వ తేదీలోగా తెలియజేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం**



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల ముసాయిదా జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలతో పాటు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియ జేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మున్సిపాలిటీ ఓటర్ల జాబితా పై సలహాలు సూచనలు అభ్యంతరాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ లో ఈనెల ఒకటో తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శించడం జరిగిందని దానిపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 8వ తేదీలోగా తెలియ జేయాలని సూచించారు. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, శనిగరపు రాజు, జి.ప్రభాకర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, నాగబెల్లి రజనీకాంత్, శ్రీనివాస్, వీరేష్ రావు, వెంకటస్వామి, నిరంజన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపిన గరిగె రాజు



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నీ 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు, మాల మహానాడు హసన్ పర్తి ముఖ్య కార్యకర్త గరిగె రాజు శాలువాతో, సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం వల్ల తెలంగాణలో మంచి వాతావరణం నెలకొందని, కానీ రోస్టర్‌లో ఎస్సీ మాల వర్గానికి చెందిన 26 ఉపకులాలను 1,2,3 గా క్యాటగిరైజ్ చేసి ఎస్సీ-3 లో చేర్చడం వల్ల మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన డెంటల్ ఎగ్జామ్‌లో ఒక్క పోస్టు కూడా మాల ఉపకులాలకు రాలేదని, అలాగే పోలీస్ శాఖలో రాష్ట్రస్థాయిలో 60 పోస్టులు భర్తీ అయినా ఒక్క పోస్టు కూడా మాల, మాల ఉపకులాలకు దక్కలేదని తెలిపారు. విద్యారంగంలో కూడా మాల ఉపకులాలు తీవ్రంగా నష్ట పోతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశం పై మరోసారి రివైజ్ చేసి మాల మరియు వారి ఉప కులాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఈ సందర్భంగా గరిగె రాజు ఎమ్మెల్యే నాగరాజు నీ తమ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# భారతదేశ చరిత్రను అర్థం చేసుకోకపోతే సమాజంలో ఆధునికతను సాధించడం చాలా కష్టం



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సెన్స్ గ్రూపు ఆధ్వర్యం లో గవర్నమెంట్ హైస్కూల్ (మాట్వాడ) వరంగల్ లో జరిగిన సదస్సు ఆద్యంతం విజ్ఞాన దాయకంగా సాగింది. ఈ సందర్భంగా "భారతదేశం - చరిత్ర- ఆధునికత" సోషల్ యాక్టివిస్టు గడియారం భార్గవ మాట్లాడుతూ భారతదేశ చరిత్రను అర్థం చేసుకోకపోతే సమాజంలో ఆధునికతను సాధించడం చాలా కష్టతరమైన పని ఔతుందనీ, పాశ్చాత్య దేశాల్లో జరిగినట్టు మతం యొక్క ఉనికిలో నుండే ఆధునికత పుట్టుకొచ్చి నట్టు మన దేశంలో జరగలేదనీ వివరించారు. ఆధునిక భారతదేశం అవతరించాలంటే వ్యక్తుల ఆలోచనలూ సంస్కృతుల తో పాటు వాటిని ఆధునికంగా ఉండగలిగే పటిష్టమైన వ్యవస్థలు కూడా ఉండాలనీ వివరించారు. రెండు సెక్షన్లు గా దాదాపు మూడు గంటలు ప్రసంగించిన ఆయన భారతదేశ చరిత్రను వివిధ కోణాల నుంచి ఆవిష్కరించారు. యాక్సియల్ యుగం అనబడే తాత్విక తార్కిక యుగం దాదాపు వెయ్యేళ్ళ పాటు భారతదేశాన్ని గొప్ప చింత నాయుతమైన దేశంగా మలచిందని చెప్పారు. భక్తి ఉద్యమాలు ఒకప్పటి సమాజంలో నెరవేర్చిన గొప్ప మంచినే నేటి సమాజ సమస్యలకు పరిష్కారాలుగా అనుకోవడం అంటే భారతదేశాన్ని చరిత్రలో వెనక్కి తీసుకెళ్ళడమే అన్నారు. ప్రముఖ పాత్రికేయులు పరిశోధకులు కల్లూరి భాస్కరం మాట్లాడుతూ భారతదేశాన్ని గురించి మనకు విదేశీ యాత్రికులు వివరించిన వివరాలే మన ఉనికిని నిర్వచించాయి తప్ప మన దేశం గురించి రాసిన మన దేశ యాత్రికులు లేకపోవడం చాలా ఆశ్చర్యం కలిగించే విషయమని చరిత్రను రికార్డు చేయడంలో మనం చాలా వెనకబడి ఉండిన్నామనీ ఇప్పటికి దానిపై ధ్యాస లేకపోవడమే కాకుండా దానిని చెరిపి వేసే చర్యలు చేపడితే భవిష్య తరాలపై ప్రభావం పడుతుందని అన్నారు. ఈ ప్రోగ్రాం నిర్వహించిన ఎస్సెన్స్ వరంగల్ సభ్యులు ఎన్నో ప్రశ్నలను అడిగి సమాధానాలు తెలుసుకోవడంతో ప్రజాస్వామికమైన చర్చా వాతావరణం అందరినీ అబ్బుర పరిచింది. డాక్టర్ విరించి మాట్లాడుతూ చర్చల ద్వారానే సత్యాన్ని తెలుసుకోగల హేతుబుద్ధి పెరుగుతుందనీ, చిన్న గ్రూపులుగా పదిమంది కూర్చుని స్నేహపూర్వక వాతావరణం లో చర్చించుకోవడం మొట్ట మొదటి ప్రజాస్వామిక లక్షణం అని అన్నారు. ఎస్సెన్స్ గ్రూపు క్రమశిక్షణ గల ఆలోచనా పద్ధతిని నేర్పేందుకు నిరంతరం కృషి చేస్తుంటుందనీ తెలిపారు."ఎస్సెన్స్ వరంగల్" నిర్వాహకులు అనురాధా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తూ చర్చా సంస్కృతిని వరంగల్ లో నెలకొల్పేందుకు ఎస్సెన్స్ వరంగల్ కృషి చేస్తుందని తెలిపారు. టీచరు కిరణ్ కుమార్ వరంగల్ ఎస్సెన్స్ అనతి కాలంలోనే సీరియస్ ఆలోచనా పరులను చదువరులనూ సభ్యులుగా చేసుకుని ముందుకు పోతుందనీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవులు అన్వర్, అరణ్య క్రిష్ణతో పాటు, కథకులు భాస్కరా చార్య, ఆచార్య ప్రద్యుమ్న, కృష్ణ కొరివి, కరీంనగర్ డాక్టర్, డాక్టర్ తిరునాథర్, జర్నలిస్టులు రచన ముదుంబి, సతీష్, రాజ్ కుమార్, రేణుక, భాస్కర్ దొమ్మటి, కార్తిక్ దేవ్, రామారావు, దేవి, చిన్నారి వర్ణిక, అనూహిత, రత్నా వెంకట్, తదితరులు హాజరయ్యారు. ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ పెండ్యాల సుమన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుండే కాక విజయవాడ, వైజాగ్, బెంగుళూరు వంటి దూర ప్రాంతాల నుండి కూడా రావడం ఆనందాన్ని కలిగించిందనీ యువతను ఇటువంటి సందస్సుల్లో పాల్గొనేలా చేయడం తక్షణ అవసరమనీ అన్నారు.



# దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్...

● నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశుమందిర్ గురువులు. ● నేను ఇదే స్కూల్లో రేకుల షెడ్డు కింద చదువుకున్నా.. ● సంస్కారం ం సైన్స్ంస్పోర్ట్స్గొ శిశుమందిర్. ● సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి శిశు మందిర్ లోనే నేర్చుకున్నా ● నా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తా. ● నా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తా. ● శిశు మందిర్ లోని 9, 10వ తరగతి విద్యార్థులందరికీ సైకిళ్లు ఇస్తున్నా. ● ల్యాప్ టాప్‌లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు క్రుషి చేస్తా. ● శిశు మందిర్‌లో చదువుకోవడం నా అద్రుష్టం... చదువుకోలేకపోవడం నా పిల్లల దురద్రుష్టం. ● పాలకుల నిర్లక్ష్యంవల్ల పాఠశాలల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోంది. ● కనీస సౌకర్యాల్లేక అల్లాడుతున్నాయి. ● విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఊసే లేదు. ● యువతకు స్కూటీ హామీ జాడే లేదు. ● ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ వారీగా డబ్బులిస్తామని ఆశ చూపారు. ● సర్కార్ హామీలు, నిధులపై ఆధారపడకుండా పిల్లల భవిష్యత్తుకు పాటుపడుతున్న సంస్థ శిశు మందిర్. ● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు. ● కరీంనగర్ సరస్వతి శిశు మందిర్ లో క్రీడా జ్యోతిని వెలిగించి 'ఖేల్ ఖుద్ణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి సంజయ్ ● పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడిన కేంద్ర మంత్రి.









**కరీంనగర్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):**దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మాణానికి క్రుషి చేసే శిల్పులు శిశుమందిర్ గురువులని కొనియాడారు. ఇంత గొప్ప స్కూల్ లో చదువుకోవడం గర్వంగా ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మం వంటి అంశాలు శిశు మందిర్ లోనే నేర్చుకున్నానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతోపాటు ల్యాప్ టాప్ సహా ఇతర సౌకర్యాలన్నీ కల్పించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల (ఖేల్ ఖుద్) ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడారు. టీచర్లతో కలిసి ఫోటోలు దిగారు. అంతకుముందు పిల్లలను ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడారు. ఏమన్నారంటే...సరస్వతి శిశు మందిర్ మీ స్కూలా? నా స్కూలా? ఇది మన స్కూల్. ఈ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పుతారు. శిశు మందిర్ అంటే ఒక బిల్డింగ్ గురించి కాద హంగు అర్భాటం కాదు దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మిస్తున్న కర్మాగారం. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇందులో చదువుకోవడం మన అద్రుష్టం.శిశుమందిర్ లో చదువుకున్న ఎంతో మంది అధికారులు అయ్యారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయ్యారు. రాజకీయ



నేతలయ్యారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే నేను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేసేలా క్రుషి చేయాలని కోరుతున్నా.కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చాక డబ్బు సంపాదనలో పడి విద్య అనే పదాన్ని పూర్తిగా మార్చేశాయి. చదువు అంటే ర్యాంకులు, మార్కులు, ప్యాకేజీలు, ఫారిన్ కోసమే అన్నట్లుగా తయారైంది. శిశు మందిర్ వ్యాపారం చేయదు. సరస్వతి శిశుమందిర్ అంటే ప్రభుత్వ పాఠశాల కాదు. ప్రైవేట్ పాఠశాల అసలే కాదు. ప్రజల మనసుల్లో నడిచే విద్యా ఉద్యమం. ఇది లాభం కోసమో, ఫలితాల కోసం నడిపే సంస్థ కాద ఒక లక్ష్యం కోసం నడిచే సంస్థ. భవిష్యత్తు కోసం పని చేసే సంస్థ. అణువణువూ దేశభక్తిని బోధించే సంస్థ. మార్కులు మనిషిని తయారు చేస్తాయా? ర్యాంకులు విలువలను నేర్పుతాయా? ప్యాకేజీలు దేశభక్తిని పెంచుతాయా? అసలు మన భారతదేశానికి ఎట్లాంటి విద్య కావాలి? మార్కులు, ర్యాంకులే కాదు దేశభక్తిని, సంపూర్ణ మనిషిని నిర్మించే విద్య కావాలి. అది సరస్వతి శిశు మందిర్ లోనే దొరుకుతుంది.ఉదయం ప్రార్థన, వందే మాతరం, భారత మాత చిత్రానికి నమస్కారం వంటి కార్యక్రమాలతో పిల్లల రక్తంలో విలువలను నేర్పుతారు. పిల్లలకు రామాయణం, మహా భారతం గొప్పతనాన్ని, అందులోని విలువలను నేర్పుతారు. గీతా సారాన్ని అర్ధమయ్యేలా చెబుతారు. అదే సమయంలో మ్యాథ్స్, సైన్స్, టెక్నాలజీ విద్యను బోధిస్తారు. అందుకే సంస్కారం ం సైన్స్ం స్పోర్ట్స్గొ శిశుమందిర్ విద్య అవుతుంది.సరస్వతి శిశుమందిర్ లో గురువు అంటే జీతం చూసే ఉద్యోగి కాదు, టైమ్ చూసే క్లర్క్ కాదు ఒక సాధకుడు. వీళ్లకు పెద్ద జీతాలు లేవు. పెద్ద పెద్ద వ్యాపార ప్రకటనలు ఉండవు. కానీ పెద్ద బాధ్యత ఉంది. దేశ భవిష్యత్తు భుజాల మీద వేసుకుంటారు. "దేశాన్ని నిర్మించే అసలైన శిల్పులు శిశుమందిర్ గురువులు."విద్యతో సంపాదన రావచ్చు. కానీ విద్యతో సంస్కారం రాకపోతే ఆ సంపాదన కుటుంబానికి, సమాజానికి భారమే. ఇది గమనించే సరస్వతి శిశుమందిర్ పిల్లలను ఉద్యోగార్థులుగా కాదు, దేశ సేవకులుగా తయారు చేస్తుంది. ఇక్కడి విద్యార్థి తన గురించి మాత్రమే కాదు, సమాజం గురించి ఆలోచిస్తాడు. ఇదే నిజమైన విద్య.సరస్వతి శిశుమందిర్ అంటే ఒక భవనం కాదు, ఒక బ్లాక్ బోర్డు కాదు ఒక సంకల్పం, ఒక సంస్కార దీపం. భారత మాత సేవ. "సరస్వతి శిశుమందిర్ పిల్లలకు విద్య ఇస్తుంది కాదు. దేశానికి దిశ చూపిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా వ్యవస్థను కాంగ్రెస్ పాలకులు నిర్వీర్యం చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని మోసం చేశారు.గత నాలుగేళ్లుగా దాదాపు రూ.10 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులను, యాజమాన్యాలను ఇబ్బంది పెడుతున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తామన్నారు. ఆ ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.10 వేలు, ఇంటర్ పాసైతే 15 వేలు, డిగ్రీ చేస్తే 25 వేలు, పీజీ చేస్తే లక్ష రూపాయలు ఇస్తామన్నారు. నయాపైసా ఇయ్యలేదు. ఆఖరికి తమ జీవితం మొత్తాన్ని స్కూల్ కు, ప్రభుత్వానికి అంకితం చేసిన రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఇవ్వాలని అడిగిన పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని అరెస్ట్ చేసి ఇబ్బంది పెడుతుంది. ప్రభుత్వం మీద ఆధారపడకుండా విద్యను బోధిస్తున్న సంస్థ శిశు మందిర్. నేను ఈ స్కూల్ లోనే చదువుకుని ఇంత వాడినయ్యానని కాలర్ ఎగరేసి చెప్పగలను. విద్య, సభ్యత, సంస్కారం, దేశభక్తి కూడా ఇక్కడే నేర్చుకున్నా. ధర్మ రక్షణ కోసం ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళుతున్న. శిశు మందిర్ విద్యార్థులంతా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి భవిష్యత్తును నిర్మించుకోవాలనికోరుతున్నా.శిశుమందిర్ లను ఆదరించండి. ప్రోత్సహించండి.

---

# క్రైస్తవ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

**● గోనె సాల్మన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి ● సర్వసభ్య సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్**









**కల్లూరు, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ సమాజానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ క్రైస్తవ నాయకులు గోనె సాల్మన్ రాజ్‌కు ఎమ్మెల్సీ లేదా నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి గానీ ఇవ్వాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు పి. ఎనోష్ కుమార్ అన్నారు.ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని టీజీఎం వర్షిప్ సెంటర్‌లో నిర్వహించిన అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రైస్తవ నాయకులు గోనే సాల్మన్ రాజు'1983 నుంచే కాంగ్రెస్‌కు అంకితమైన జీవితం' అన్నారు. ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ..గోనె సాల్మన్ రాజు 1983 సంవత్సరంలో ఎన్ఎస్యూఐ నగర ప్రధాన కార్యదర్శిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించారు. రాజకీయంగా మాత్రమే కాకుండా, సామాజికంగా, ముఖ్యంగా క్రైస్తవ సంఘాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి గోనె సాల్మన్ రాజ్ అని ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, వారి హక్కుల కోసం కృషి చేయడంలో ఆయన పాత్ర విశేషమని అన్నారు. క్రైస్తవ సంఘాల సంక్షేమానికి గోనె సాల్మన్ రాజు సేవలు,క్రైస్తవ సంఘాల ఐక్యత కోసం నిరంతరం కృషి, పాస్టర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు, మైనారిటీ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ, యువతను రాజకీయంగా చైతన్యవంతం చేయడంవంటి అంశాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడని ఎనోష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే గుర్తించాలని స్పష్టమైన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్న ఎనోష్ కుమార్,"ఇప్పుడు ప్రభుత్వం గోనె సాల్మన్ రాజు సేవలను గుర్తించి, ఎమ్మెల్సీగా గానీ, లేక నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవిగా గానీ బాధ్యతలు అప్పగించాలన్నారు.ఇది కేవలం వ్యక్తిగత గౌరవం కాదు, క్రైస్తవ సమాజానికి ఇచ్చే గౌరవం అని వ్యాఖ్యానించారు. క్రైస్తవ సమాజాన్ని ప్రేమించి, క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలకు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా పాస్టర్లకు ప్రేమ విందు ఏర్పాటు, చర్చిల అలంకరణకు రూ.30 వేలు ఆర్థిక సహాయం, క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సహకారం అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం క్రైస్తవ సమాజాన్ని మరింత సంఘటితంగా మార్చే దిశగా కీలకంగా మారిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాజకీయంగా, సామాజికంగా క్రైస్తవుల స్వరం బలంగా వినిపించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో సంస్థాగత బలోపేతానికి కీలకంగా నియోజకవర్గ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.నియోజకవర్గ కమిటీ :నియోజకవర్గ అధ్యక్షులుగా రెవ పి.డి దాసు, ప్రధాన కార్యదర్శి పాస్టర్ డి. నతానియేలు, కన్వీనర్ రెవ యం. కెనడి రాజులను ఎన్నుకొన్నారు.ఏఐసీసీ ఇండిపెండెంట్ క్రిస్టియన్ మండల నూతన కమిటీ :వర్కింగ్ ప్రెసిడెంట్‌పాస్టర్ పెరుమాళ్ళ దయాకర్, మండల అధ్యక్షులు రెవ. తేళ్ళ ఎబినేజర్, వైస్ ప్రెసిడెంట్లు పాస్టర్ యం. జాన్ పరం జ్యోతి, పాస్టర్ యన్. సుందర్ రాజు,జనరల్ సెక్రటరీగా పాస్టర్ రాయల తిమోతి, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ గద్వాల విజయ షాలేము దాసన్న,ట్రెజరర్ గా పాస్టర్ గౌడిపేరు జీవన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ ఆదూరి రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీగాపాస్టర్ రాయల థామస్, ప్రేయర్ సెల్ కన్వీనర్ గా పాస్టర్ డి. సమర్పణ పాల్, గౌరవ సలహాదారులు బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌పాస్టర్ కట్టా మహేష్, బ్రదర్ వేము ప్రభాకర్, పాస్టర్ బాల సుందరం,పాస్టర్ యెహోషువ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలోప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి. నిర్మల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు, పలువురు దైవజనులు, పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులుతదితరులు పాల్గొన్నారు. రాజకీయ ప్రాధాన్యత : ఈ సమావేశం కేవలం ఒక సంఘ సమావేశంగా కాకుండా, క్రైస్తవ సమాజ రాజకీయ భవిష్యత్తును నిర్దేశించే కీలక మైలురాయిగా, రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గోనె సాల్మన్ రాజుకు ఎమ్మెల్సీ లేదా నామినేటెడ్ పదవి డిమాండ్ చేయడం ద్వారా, క్రైస్తవ సమాజం తమ రాజకీయ హక్కులపై స్పష్టమైన స్వరం వినిపించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గోనె సాల్మన్ రాజు సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన బాధ్యత అప్పగిస్తే, అది కేవలం ఒక వ్యక్తికి ఇచ్చిన గౌరవం కాదు తెలంగాణ క్రైస్తవ సమాజానికి ఇచ్చిన న్యాయం అవుతుందన్న అభిప్రాయం ఈ సమావేశంలో ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్ ను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ కమిటీని, మండల కమిటీని, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు డేవిడ్ రాజును శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్తపల్లి మేషక్, రాష్ట్ర నాయకులు మేకల ప్రసాద్, సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గంల నుండి ఎఐసిసి నాయకులు, దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

---

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని మంగళవారం పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు.**చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు :** పక్షలతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమీపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా



ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలుశిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# సంక్రాంతి సెలవులను ప్రతి ప్రైవేట్ స్కూలు కచ్చితంగా పాటించాలి

**● పాటించని ప్రైవేట్ స్కూల్స్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ● ప్రైవేట్ టీచర్స్ కు జరిగే శ్రమ దోపిడీ ని అరికట్టాలి ● తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరంజిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**



**సత్తుపల్లి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను ఈనెల 10వ తారీఖు నుంచి 16వ తారీకు వరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రైవేట్ స్కూల్ పాటించి, అమలుపరచాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను పాటించటంతో పాటు ప్రైవేట్ టీచర్స్ కు జరిగే శ్రమ దోపిడీని అరికట్టాలని, విద్యా శాఖ నిబంధనలను ప్రతి ప్రవేటు స్కూలు పాటించాలని అన్నారు. ట్రస్మా సంఘం పేరుతో ఉండే కొన్ని ప్రైవేట్ స్కూల్స్ సంక్రాంతి సెలవులను పాటించకుండా, స్కూల్స్ నడపాలని చూస్తున్నాయని అట్టి స్కూల్స్ పైన విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా లో విద్యా శాఖకు చెందిన కొంతమంది అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు మద్దతుగా ఉండి, ప్రైవేటు స్కూల్స్ మనుగడకు సహకరిస్తున్నారని ఇది హేయమైన చర్యని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ప్రైవేట్ స్కూల్లో టీచర్స్ కు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,ప్రభుత్వ సెలవుల ను కచ్చితంగా టీచర్స్ కి వర్తింపజేయాలని యాజమాన్యాలకు సూచించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్లో అర్హత కలిగిన (ట్రైనింగ్) టీచర్స్ ను ఉద్యోగులుగా తీసుకోవాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ టీచర్స్ ను గుర్తించి ,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని , వాటితో పాటు 5 లక్షల రూపాయల జీవిత భీమాను ప్రైవేట్ టీచర్స్ కు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గణేష్, చౌహన్, సురేష్ ,అవినాష్, ప్రశాంత రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

**● ప్రమాదాలు కుటుంబాలలో విషాదాన్ని నింపుతున్నాయి**

**● వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ**




**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** రోడ్డు భద్రతా వారోత్సవాల లో భాగంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ పోలీసు అధికారుల సమన్వయం తో పోచంమైదాన్ కూడలిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రత పై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశం అని అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్న విషాద కథలుగా మారుతున్నాయని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం ఇవన్నీ ట్రాఫిక్ ఉల్లంఘనలుగా తెలిపారు. ఒక్క క్షణపు నిర్లక్ష్యం ఒక ప్రాణాన్ని తీస్తుంది కావున వాహన దారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. సాయికుమార్, సెంట్రల్ జోన్ డిసిపి.ధార కవిత, ఏఎస్పి శుభం, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, వరంగల్ బార్ అసియేషన్ ప్రెసిడెంట్ వలస.సుధీర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ.జయపాల్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయతీల నిర్వహణ మెరుగుపడాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలుపై ఉపాధ్యాయులు దృష్టి సారించి, పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి**

**రైతుల పంటలకు సరిపడే యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది**

**ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు సన్నద్ధం చేయాలి**

**అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాల స్థితిగతులపై అధికారులతో సమీక్ష**



**వేంసూరు, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**జిల్లాలో గ్రామ పంచాయతీ ల నిర్వహణ మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం వేంసూరు మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మండల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి మండల అధికారులతో సమీక్షించారు. భూ భారతి రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనామా పెండింగ్ అప్లికేషన్లు, కుల ధృవీకరణ ప్రతాలు, మీ సేవా సర్టిఫికేట్ లు, మండల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, ఇజిఎస్ పనులు, రుణాల మంజూరు, యూరియా పంపిణీ, ప్రాథమిక వైద్యశాలలో మహిళ సాధారణ ప్రసవాల పెంపు, ఆర్&బీ రోడ్ల మరమ్మత్తులు, రోడ్ భద్రతా ప్రమాణాలు, లేబర్ బడ్జెట్ ప్రతిపాదన పై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు కార్యదర్శి పాత్ర అత్యంత కీలకమని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. పంచాయతీ నిర్వహణ మెరుగు పడాలని, ప్రతి రోజు పారిశుధ్య పనులు, చెత్త సేకరణ జరిగేలాగా పర్యవేక్షించాలని, గ్రామాల నిర్వహణ పనులకు ట్యాక్స్ లను సకాలంలో వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేసే విధంగా మండల విద్య అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని, ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్పించాలని తెలిపారు. మండలంలో యూరియా పంపిణీ కి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. హౌసింగ్ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లా నుంచి ఉన్నారని, రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లా పరిధిలో అత్యధికంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అన్నారు. వేంసూరు మండలంలో 616 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వాటిలో ఇండ్లు స్లాబ్ పూర్తి చేసుకొని ఉన్నాయని, గ్రామీణ ప్రాంత అభివృద్ధి లో భాగంగా 237 ఇండ్లకు రుణాలు కల్పించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భినులకు సాధారణ ప్రసవాలు పెంచే విధంగా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల పలు శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రంలో వేంసూరు తహసీల్దారు జె. మానిక్ రాజ్, వివిధ శాఖల మండల అధికారులు, పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్త అందజేతకు సహకరించాలి

**● బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**● 56వ డివిజన్‌లో తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం**



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లు తడి పొడి చెత్త అందజేతకు సహకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం హన్మకొండ పరిధి 56 వ డివిజన్ సురేంద్రపూరి కాలనీ ప్రాతం లో తడి పొడి చెత్తను వేరు చేసి అందించడం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది తడి పొడి చెత్త ను వేరు చేసి అందించాలని అవగాహన కల్పిస్తూ స్థానికంగా ఉన్న రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ తో పాటు అపార్ట్మెంట్ వాసులు ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి అందించేలా చూడాలన్నారు అంతే కాకుండా హానికర (హజార్డస్) చెత్తను వేరు గా అందజేయాలని అన్నారు. గోపాల్ పూర్ 60 ఫీట్ రోడ్డు ప్రాంతం లోని సురేంద్ర పూరి కాలనీ లో స్థానికుల అవసరాల మేరకు డ్రైన్ ల ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, డి ఈ రవి కిరణ్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, టి పి ఎస్ సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ , ఆస్కీ ప్రతినిధి డా. రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు సిఎం రేవంత్



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. జనవరి 18న యస్ఆర్ అండ్ బి జిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు గంటలకు ఖమ్మం చేరుకుంటారని ఖమ్మంలో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నట్లు హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా జరిగే సభకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని తెలిపారు. సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ సభ

**● 20న జాతీయ స్థాయి సెమినార్ ● 12న కవి సమ్మేళనం ● బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డి. రాజా ● ర్యాలీలు, సభలు, సమావేశాలతో విస్తృత ప్రచారం**

**● ఆహ్వాన సంఘ కార్యదర్శి భాగం**




**ఖమ్మం ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో జాతీయస్థాయి సభ జరగడం ఇదే మొదటిసారి అని, వందేళ్ల సిపిఐ సమర చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని, వీరితో పాటు కళాకారులు, వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో గడిచిన నాలుగు రోజులుగా జీపుజాతాలు నిర్వహించామని 8న అన్ని మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని 9న జిల్లా కేంద్రం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. 10 నుంచి 14 వరకు కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆయన తెలిపారు. **20న జాతీయ స్థాయి సెమినార్ :** ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్కు అన్ని వామపక్షల జాతీయ నాయకులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షల నేతలు దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్ల అనే - అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు. **12న కవి సమ్మేళనం :** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను పురస్కరించుకుని జనవరి 12న స్థానిక డిపిఆర్సి భవనంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ కవులు సుద్దాల అశోక్ తేజ, వివిల్ తో పాటు అభ్యుదయ కవులు ఖమ్మం జిల్లాకు చెందిన కవులందరిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించి రచనలను సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక కవితల సంకలనాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 17న జాతీ య స్థాయి ఎద్యుకేషన్ సబ్ కమిటీ సమావేశం అంతకు ముందు ప్రత్యేక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, ఆహ్వాన సంఘ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షుడిగా మారం కుమారస్వామి యాదవ్



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం హసన్ పర్తి లో యాదవ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా మారం కుమారస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా నలిగేటి అనిల్, కాల్వ మల్లయ్య, దాడి బిక్షపతి కోశాధికారిగా, మారం సదానందం, మర్రి కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా మారం రాకేష్, మారం గోపి, కార్యవర్గ సభ్యులుగా మారం శ్రీకాంత్, రణధీర్, గౌరవ అధ్యక్షులుగా వేల్పుల సదానందం, దాడి ఎల్లయ్య, సలహా దారులుగా అట్ల కరుణాకర్, పొలం రవి, వేల్పుల పెద్ద రవీందర్, కుమారస్వామి, లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నికైన వారిని సంఘసభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు మారం నరం, మారం కొమురయ్య, దాడి రాజు, దాడి చిరంజీవి, సాంబయ్య, వేల్పుల సంపత్, మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధికి మూలం: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ...









**హుజురాబాద్/సైదాపూర్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల పర్యటనలో భాగంగా ఆయన నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునిగంటి స్వప్న-సంతోష్, ఉప సర్పంచ్ గోపగాని నవీన్, వార్డు సభ్యులు పోడిశెట్టి అజయ్, అరుణ్ కుమార్, మునిగంటి రాధిక, భువనగిరి వెంకటలక్ష్మి, మునిగంటి రాజు కుమార్, వంగ తిరుమలేష్‌లను ఆయన శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.అనంతరం డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ.. భవిష్యత్తులో యువత, మహిళలు రాజకీయాల్లోకి వచ్చి సమాజ మార్పుకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో యువత ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. చదువుకున్న వారు, యువత నాయకత్వ బాధ్యతలు చేపట్టినప్పుడే పారదర్శకమైన పాలన అందుతుందని అభిప్రాయపడ్డారు.తదనంతరం, దివంగత మాజీ జెడ్పీటీసీ మరియు సింగిల్ విండో చైర్మన్ అనగోని వెంకటరాజం నివాసానికి వెళ్లిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ, ఇటీవల మృతి చెందిన ఆయన సతీమణి అనగోని కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, సామాజిక కార్యకర్త గాదేపాక కుమార్ రాజా, వేముల శ్రీనివాస్, ఖాతా శ్రీకాంత్, గున్నాల కృష్ణమూర్తి గౌడ్, పైడిపల్లి రవీందర్ గౌడ్, బోనగిరి సందీప్, ఏ. శ్రీనివాసరావు, టీమ్ PHK సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చమ్మ మృతికి ఎంపీ రవిచంద్ర సంతాపం


**ఖమ్మం ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి వున్నం అచ్చమ్మ మృతి పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. అచ్చమ్మ మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, ఆమె లేని లోటు ఆ కుటుంబానికి పూడ్చలేనిదని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మయ్యకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ రవిచంద్ర ప్రార్థించారు.

## పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ



**హన్మకొండ,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** 66 వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు సింగిల్ పేజీ (ఈ సి ఓ) పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66 వ డివిజన్ కార్పొరేటర్ గురు మూర్తి శివకుమార్ హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సింగిల్ పేజీ ఈ సి ఓ క్యాలెండర్ విద్యార్థులతో పాటు పెద్దలకు కూడా తేదీ వారములను తెలుసు కోవడానికి ఉపయోగ పడడమే కాకుండా పర్యావరణం పై అవగాహన కల్పించడమే కాక ఒక పజిల్ గా తేదీలను కనుక్కోవడం గణిత శాస్త్రము సమ్మిళిత మై ఉండడం ఈ క్యాలెండర్ ప్రత్యేకత అని సుజాత విద్యానికేతన్ పాఠశాల గత 30 సంవత్సరముల నుండి పర్యావరణం పై అనేక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని విద్యార్థులందరూ పర్యా వరణంపై అవగాహన పెంచుకొని ప్రకృతిని కాపాడి తమ భావి జీవితాన్ని ఆరోగ్యకరంగా గడపాలని ఇటువంటి మంచి పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యమును అభినందిస్తున్నానని తెలిపినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట ప్రశాంతరం కరుణ మాట్లాడుతూ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి పర్యావరణహిత కార్యక్రమాలు వనమహోత్సవము గ్రీన్ దీపావళి గ్రీన్ రంగోలి గ్రీన్ హోలీ పేపర్ కైట్స్ డే ధరిత్రి దినోత్సవం జల సంరక్షణ మట్టి వినాయక విగ్రహాల తయారీ మరియు ఉచిత పంపిణీ మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందుకు పాఠశాలకు అనేక జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో పర్యావరణ మిత్ర అవార్డులు రావడం జరిగినదని విద్యార్థులను ఏకో టూరిజం కింద ఏటూరునాగారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి విజ్ఞాన విహార యాత్రకు తీసుకువెళ్లడం జరిగినదని ఇకముందు కూడా పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు చదువుతో పాటు ప్రకృతి పర్యావరణము ప్రాణుల పట్ల దయ కలిగి ఉండడం జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవడం మొదలగు అంశాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యం







### ● జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యం మని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఎస్సి సెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, విశిష్ట అతిథిగా రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా ఎస్సి సెల్ కమిటీ సభ్యులు, అన్ని మండల ఎస్సి సెల్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించనైనది. అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన 70 మంది దళిత సర్పంచ్ లకు జిల్లా ఎస్సి సెల్ ముఖ్య అతిథులుగా హజరైన నూతి సత్యనారాయణ గౌడ్, రాయల నాగేశ్వరరావులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత సర్పంచ్ లు గా ఎన్నిక కావడానికి తోడ్పడిన రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజాపాలన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రివర్గ సభ్యులకు, శాసనసభ, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సి సర్పంచ్ ల గెలుపుకు కారకులైన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ లుగా ఎన్నికైన అందరూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, రాష్ట్ర కిసాన్ నాయకులు దాసరి దానియేలు, జిల్లా ఐయన్టియుసి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా యువజన కాంగ్రెస్, సేవాదళ్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, ముళ్ళపూడి సీతారాములు, కొండూరి కిరణ్, యన్ఎస్యుఐ నాయకులు యశ్వంత్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయి









### క్రీడలు పోలీస్ సిబ్బందిలో ఒత్తిడి తగ్గించి ఉత్సాహం నింపుతాయి

### 15వ బెటాలియన్ బి. గంగారంలో ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్‌ఉ2026 ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 15వ బెటాలియన్ బి. గంగారం ప్రాంగణంలో మంగళవారం రోజున ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్‌ఉ2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా హాజరై, పోలీస్ సిబ్బంది కంటింజెంట్ కవాతును పరిశీలించి స్పోర్ట్స్ మీట్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కలిసి క్రీడాకారులను కలెక్టర్ పరిచయం చేసుకొని, 100, 200 మీటర్ల పరుగు పందెం పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు. శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో సమన్వయం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, స్ఫూర్తి, పోటీతత్వం, సమన్వయ బావం మరింత బలపడుతుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతు అత్యంత ఆకర్షణీయంగా ఉందని, వారి క్రమశిక్షణ, సమయపాలన అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినా, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయం అని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది విధి బాధ్యతలతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయమని, ఇలాంటి క్రీడా పోటీలు సిబ్బందిని మరింత సమర్థవంతమైన ప్రజాసేవకు ప్రేరేపిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, కమాండెంట్ ఎన్. పెదబాబు, అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా, బి. వేణుగోపాల్ రెడ్డి, ఏవో వి. అశోక్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.